neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY






తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 26 ఆదివారం ఏప్రిల్ 2026 సంపుటి : 15 సంచిక :353 పేజీలు 12 వెల : 5/-




## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

- లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి
- టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్
- మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్25
నీలగిరి వార్త

మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.



## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

- రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి
- కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్న మంత్రి

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాం డ్లకు తమ ప్రభుత్వం అంగీకరి ంచిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్ల డించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్య క్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు , అధి కార ప్రతినిధులతో ఆయన వర్చువల్ సమావేశం



# తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1...

## జెండా ఊపి ప్రారంభించిన సిఎం రేవంత్




హైదరాబాద్,ఏప్రిల్25నీలగిరి వార్త

హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ ఫైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం...



## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

- రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు
- ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

## మే9న ప్రధాని మోడీ పర్యటన

- రాష్ట్రంలో పలు ప్రాజక్టులకు ప్రారంభోత్సవాలు

హైదరాబాద్,ఏప్రిల్25నీలగిరి వార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వ హించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది.

## సిఎం రేవంత్‌తో పోలీస్ అధికారుల భేటీ

హైదరాబాద్,ఏప్రిల్25(నీలగిరి వార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో సీనియర్ పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్ లు కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీరికి డిజిలుగా ప్రమోషన్లు ఇచ్చింది. దీంతో వీరు సిఎం కలిసారు.



## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు..!

- గణపతి తదితరులు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారు
- తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్25నీలగిరి వార్త:



తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతి మదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు.



## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

- తెలంగాణలో వచ్చిదే బిజపియే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

హైదరాబాద్,ఏప్రిల్25
నీలగిరి వార్త:

కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది..

## సిరిసిల్ల నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కేటీఆర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ఈ ప్రభుత్వం వడ్లు కొంటే మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందని కొనటం లేదు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెల రోజుల నుంచి కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకొస్తే ఇప్పటివరకు ఒక్క గింజ కొన్న పాపానపోలేదు రైస్ మిల్ కేటాయించపోతే ఎవరు కొనాలి ఎలా తూకం వేయాలిదళారులకు అప్పగిస్తే వాళ్ళు ఇంత కమిషన్ ఇస్తారు.. అందుకే కొనకుండా వదిలేశారు రైతుబంధు అని చెప్పి అది కూడా ఇవ్వడం లేదు సిరిసిల్లలో అధికారులను అడిగితే 1000 క్వింటాలు కూడా వడ్లు కొనలేదని అంటున్నారు అకాల వర్షం వచ్చి ధాన్యం తడిసిపోయి పాడైపోతుందని రైతులు టార్పలిన్ కవర్లు కొని కప్పుకుంటున్నారు ఇంత దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఎక్కడా చూడలేదు రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి లేదంటే మేము రోడ్డెక్కుతాం రెండేళ్లలో మళ్ళీ మన ప్రభుత్వం వస్తుంది.. ఆ తర్వాత రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు



## మే 6న జాబ్ మేళా

- యువత పేర్లు నమోదు చేసుకోవాలి

పెద్దపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త

"ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భఈ మేళాలో మ్యాను ఫాక్చరింగ్, ఐటీ, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, ్వరు. రాష్ట్ర వ్యాప్తంగా 250౦ డిప్లొమా, డిగ్రీ, పీజీ అర్హత కలిగిన వారుతో పాటు ఫ్రెషర్స్, అనుభవం ఉన్న వారు ఈ మేళాలో పాల్గొనవ చ్చన్నారు. ఆసక్తి గల యువత ఆన్‌లైన్‌వివరాలు ఎస్ అయువత ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.



## గుంటనక్కలు, తోడేళ్ల మధ్య కెసిఆర్ బందీ

- మన మనిషి కాదు...మర మనిషిగా మారిన కెసిఆర్
- బిఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది

హైదరాబాద్,ఏప్రిల్25
నీలగిరి వార్త

గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్ అని కల్వకుంట్ల కవిత అన్నారు.

# జాగృతి కవిత బహిరంగ సభకు 600 మంది

## సామాజిక భౌగోళిక తెలంగాణ కవితక్కతో సాధ్యం

## దేవరకొండ నియోజకవర్గం నాయకుడు లకుమారపు మల్లయ్య

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ జాగృతి కవిత బహిరంగ సభకు మద్దతుగా దేవరకొండ నియోజకవర్గం పరిధి నుండి పది ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులలో 600 మంది వరకు తరలించారు.ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం జాగృతి నాయకులు లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి తరలి రావాలని జాగృతి నాయకులు పిలుపునిచ్చారు.గత, ప్రస్తుత ప్రభుత్వం మ్యాని ఫెస్టోలు అమలు చేయలేదని , మా మ్యాని ఫెస్టో అందరికి న్యాయబద్దంగా ఉంటుందన్న ఆశభావం ఉందని, మా పార్టీ భవిష్యత్లో అధికారంలోకి వస్తుందని ఆశిస్తున్నామని, ఉద్యమ నాయకులకు కూడా మంచి స్థానం కలిపిస్తామని, గత పాలకులకు భిన్నంగా కవిత రాజకీయాల్లో రాణించి మంచి పరిపాలన అందిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కవితకు రాజకీయపరంగా అపారమైన అనుభవం ఉందని భవిష్యత్తులో తెలంగాణ ముఖ్యమంత్రి అవుతుందని, రాజకీయాల్లో కవిత చరిత్ర సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# మేడేను జయప్రదం చేయండి, సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారామ్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఏప్రిల్ 25**

మునగాల:ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను జయప్రదం చేయాలని సిపిఐ మండలనాయకులు సిహెచ్ సీతారామ్ కార్మికులకు పిలుపునిచ్చారు, శనివారం మండల కేంద్రంలోని స్థానిక చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్ నందు నిర్వహించిన ఏఐటీయూసీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమెరికాలోని చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికులు ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాటం చేస్తుండగా ఆనాటి పాలక ప్రభుత్వాలు కార్మికులపై జరిపిన కాల్పుల్లో నేలకొరిగిన కార్మికుల గుండెల్లో నుండి చిందిన రక్తం నుండి పుట్టిందే ఎర్రజెండా అని, ఆనాటి నుండి కార్మిక దినోత్సవం గా మేడే ఉత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 1న నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు,ఈసమావేశంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, దుస్స కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.




# పేదింటి ఆడబిడ్డల సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాలకు వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సూర్యాపేట శాసన సభ్యులు జగదీశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని 701మంది లబ్ధిదారులకు రూ.7.02కోట్ల విలువైన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల పేరుతో దళారుల దందా: దేవరకొండ పోలీస్ స్టేషన్ లో కలకలం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో పోలీసుల పేరుతో దళారులు సాగిస్తున్న వసూళ్ల పర్వం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరిస్తామని నమ్మబలికి, బాధితుడి నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**అసలేం జరిగిందంటే?**

తాటికోల్ గ్రామానికి చెందిన జూలూరు నగేష్ అనే వ్యక్తికి తన భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఈ వివాదాన్ని పరిష్కరించే క్రమంలో గ్రామ పెద్దగా చెప్పుకునే జూలూరు రేణు గౌడ్ మధ్యవర్తిత్వం వహించారు. ఈ క్రమంలో, సర్కిల్ ఇన్ స్పెక్టర్ (కి ఇవ్వాలని, అప్పుడే కేసు సద్దుమణుగుతుందని నమ్మబలికి నగేష్ వద్ద నుంచి ఒక లక్ష రూపాయలు తీసుకున్నట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు.

**వరుస ఆరోపణలు - అధికారుల పేరు దుర్వినియోగం**

గతంలో కూడా సదరు వ్యక్తులు సీఐ పేరు చెప్పి ఇలాగే వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. పోలీసు అధికారుల ప్రమేయం ఉందో లేదో తెలియదు కానీ, వారి పేరును అడ్డం పెట్టుకుని గ్రామస్థుల మధ్య పంచాయతీల్లో దళారులు చక్రం తిప్పుతుండటం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.తన వద్ద నుండి లక్ష రూపాయలు వసూలు చేసి మోసం చేశారని బాధితుడు నగేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ వ్యవహారంపై బాధితుడు స్వయంగా సీఐని కలిసి ఫిర్యాదు చేయగా, పూర్తి స్థాయిలో



విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

**విచారణలో తేలాల్సిన నిజాలు**

నిజంగానే ఈ దందాలో పోలీసుల పాత్ర ఒందా? లేక దళారులు అమాయక ప్రజలను భయపెట్టి పోలీసుల పేరుతో జేబులు నింపుకుంటున్నారా? అన్న కోణంలో విచారణ జరగాల్సి ఉంది. గ్రామాల్లో ఇలాంటి మధ్యవర్తుల మోసాలకు గురికావద్దని, నేరుగా పోలీసులను ఆశ్రయించాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ని రాష్ట్ర పండుగగా నిర్వహించడం హర్షణీయం

## మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఆర్యవైశ్య సంఘం జిల్లా అద్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా పొలిటికల్ జె ఎసి చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్

**నీలగిరి వార్త, సూర్యాపేట**

ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య పొలిటికల్ జేఏసీ జిల్లా చైర్మన్ మాజీ మున్సిపల్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తా, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదితా లక్షాధి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తరతరాలుగా ఆర్యవైశ్యులు తమ కుల దేవత గా పూజలు చేస్తున్న వాసవి మాత జయంతిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గౌరవం కల్పించడం పట్ల వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రి మండలి కి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్



కాల్వ సుజాత గుప్తాకి ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట జిల్లాలోని ప్రతి మండలంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లాలో అధికారికంగా నిర్వహించే వాసవి మాత జయంతి కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, సింగిరికొండ రవీందర్, మంచాల రంగయ్య, బెలిదె శ్రీనివాసులు, కుక్కడపు శ్రీనవాస్, చల్లా లక్ష్మయ్య, బిక్కుమళ్ల కృష్ణ, మిట్టపల్లి రమేష్,బిక్కుమళ్ల ఉపేందర్, గుండా రమేష్, కక్కిరేణి మోహన్ , బచ్చు పురుషోత్తం, కొండ్లె కృష్ణయ్య, సోమ ప్రవీణ్ , కర్నాటి వంశి , శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిగూడెం దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలకు మాజీ మంత్రి హరీష్ రావు ని ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## ఉత్సవాలకు హాజరవుతానన్న మాజీ మంత్రి హరీష్ రావు

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 25**

మునగాల :మండలపరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ ఉపనేత తన్నీరు హరీశ్ రావు ని ఆహ్వానిస్తూ శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ లతో దేవాలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి ప్రతాపరెడ్డి, తిమ్మారెడ్డి గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది, ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు మే 4 వ తేదీ సోమవారం నుండి 6వ తేదీ బుధవారం వరకు నిర్వహించడం జరుగుతుందని, 6వ తేదీన దేవాలయం నందు స్వామి వారి నూతన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం మరియు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నామని, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా మాజీ మంత్రి ,బిఆర్ఎస్ పార్టీ శాసనసభ ఉపనేత తన్నీరు హరీష్ రావును ఆహ్వానిస్తూ వారికి నేడుశుభ ఆహ్వాన పత్రికను అందించడం జరిగిందని, వారు తప్పకుండా గ్రామంలో జరిగే స్వామివారి



విగ్రహా ప్రతిష్టాపన మహోత్స కార్యక్రమాలకు హాజరవుతానన్నారని ఆయన తెలిపారు,ఈకార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోవింద రెడ్డి, నరేశ్, సీతారామ రెడ్డి, సత్తిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,షేక్ సైదా,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్కూటీల పంపిణీ

**నీలగిరి వార్త, సూర్యాపేట:**



దివ్యాంగులు, వయోవృద్ధులు ఉ ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారిత శాఖ, తెలంగాణ దివ్యాంగులు సహకార సంస్థ ద్వారా జిల్లాలోని దివ్యాంగులకు ఇతరుల సహాయం లేకుండా వారు, వారి జీవితాన్ని ఆత్మవిశ్వాసంతో గడపడానికి ఈ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో వారికి సహాయ ఉపకరణాలు అందచేయటం లో భాగంగా శనివారం సూర్యాపేట నియోజకవర్గం లబ్ధిదారుల కు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా దివ్యాంగ లబ్ధిదారులకు అందించే దివ్యాంగుల రెట్రో ఫిట్మెంట్ స్కూటీలు మరియు అంగన్వాడీ టీచర్లకు ఫైవ్ జి స్మార్ట్ ఫోన్లను రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు మహిళలు ఆత్మవిశ్వాసంతో తమ స్వశక్తితో ఇంకా అభివృద్ధి చెందాలని, అంగన్వాడి మహిళలకు అందించిన 5జి స్మార్ట్ ఫోన్లతో నైపుణ్యాన్ని పెంచుకొని వాటి ద్వారా చిన్న పిల్లలకు ఆటలు, పాటలు, రైమ్స్ నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేణారెడ్డి , వైస్ చైర్ పర్సన్ షఫీ వుల్లా, ఆర్డీఓ వేణుమాధవ్ , ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , సంక్షేమ అధికారి కె. నరసింహారావు, దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, అధికారులు, సిడిపివో, అంగన్వాడీ సూపర్ వైజర్స్, జిల్లా ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కలకోవ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన సర్పంచ్ మండవ వెంకటాద్రి

**ఉపాధిహామీకూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందజేసిన**

**-గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి**

**-గ్రామకార్యదర్శి దొంగలు సైదులు**

మునగాల ప్రతినిధి

నీలగిరివార్త:: ఏప్రిల్ 25





మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీపథకం పనులను పరిశీలించి ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేసి వడదెబ్బ రాకుండా కూలీలకు అవగాహన కల్పించి మాస్టర్ రోల్ ను చెక్ చేసిన గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, మాట్లాడుతూ, ఉపాదామి ఉపాధి హామీ కూలీలు ప్రతి ఒక్కరు ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున, వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్స్ వాడుకోవాలని, ఉపాధి హామీ కూలికి, ఉదయం తొందరగా వచ్చి తొందరగా పనులు ముగించుకొని ఎండ తీవ్రత పెరగకముందే ఇంటికి చేరుకోవాలని, కూలీలకు సూచించారు,ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా మేదరమట్ల వెంకటేశ్వరరావు ఎన్నిక

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 25



మునగాల: రైతాంగ సమస్యల పైన నిరంతరం పనిచేస్తూ రైతుల పక్షపాతిగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎంపిక కాటం అనేకమంది హర్షం వ్యక్తం చేశారు ఈనెల 23 24 25 తేదీల్లో కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం పట్టణంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభల్లో మేదరమట్ల వెంకటేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైనరు ఆయన మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై ఆ ప్రాంతంలో రైతు వ్యవసాయ కార్మిక కార్మిక రైతాంగ ఉద్యమాల్లో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు కొక్కిరేణి సింగల్ విండో చైర్మన్ గా లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి రైతు బాంధవుడు గా పేరు తెచ్చుకున్న ఉన్నారు ఆయన నిరంతరం రైతాంగానికి గిట్టుబాటు ధర కావాలని లిఫ్ట్ ఇరిగేషన్ల సమస్యలపైన అతివృష్టి అనావృష్టి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతు రక్షణ కోసం నిరంతరం పోరాటం నిర్వహించిన పాత్ర వెంకటేశ్వరరావు దక్కుతుంది ఆయన నిరంతరం ఐకెపి కేంద్రాల సందర్శించి రైతు సమస్యలు పోరాట నిర్వహించేవారు

# కల్తీ/ బిటి -3 విత్తనాల నిర్మూలనకు విత్తన టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు

**మన గ్రోమోర్ సెంటర్ విత్తన దుకాణాన్ని పరిశీలించిన టాస్క్ ఫోర్స్ అధికారులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 25

మునగాల:మండలకేంద్రంలో విత్తనాలు, ఎరువుల టాస్ఫోర్స్ టీమ్స్నివ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలవ్యవసాయఅధికారి, తహసిల్దార్,మండల ఎస్సై ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగింది.శనివారం మండల టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో మునగాల లోని మన గ్రోమోర్ సెంటర్ విత్తన దుకాణాన్ని పరిశీలించడం జరిగింది.మండలం లో బిటి -3/ నకిలీ / అక్రమ విత్తనాల నిర్మూలన సమర్థవంతంగా చేయుటకు ఈ టాస్ఫోర్స్ టీం పని చేయడం జరుగుతుంది. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు గుర్తుంచుకోవాల్సిన విషయాలు 1. లైసెన్స్ ఉన్న డీలర్ల ద్వారా మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి2. తెల్లటి బట్ట సంచుల్లో లేదా సరైన లేబుల్ లేకుండా ప్యాక్ చేసినవి / అసలు కంపెనీ ప్యాకెట్లను అనుకరించి వదులుగా అమ్మేవి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయకూడదు3. ముఖ్యంగా ప్రభుత్వం చే నిషేధించబడిన బీటీ 3 పత్తి విత్తనాలు అమ్మేవారు, కొనుగోలు చేసిన రైతులు చట్టరీత్యా బాధ్యులు అవుతారు4. విత్తనాల కొనుగోలుకు బిల్ తప్పనిసరిగా తీసుకోవాలి5. తాత్కాలికంగా వచ్చేవారు, ధర తక్కువకే అమ్మే విత్తనాలు మరియు రాత్రి వచ్చి అమ్మే వ్యక్తుల వద్ద విత్తనాలు కొనవద్దు అని రైతులకు తెలియజేయడం జరిగిందిఅలాగే గ్రామాలలో ఎవరైనా బిటి-3 ప్రత్తి విత్తనాలు అమ్మేవారు లేదా కొనేవారు ఉన్నట్లయితే వారి సమాచారం తప్పనిసరిగా పోలీస్ శాఖకు లేదావ్యవసాయశాఖకు సమాచారం



అందించవలసిందిగా కోరడమైనది, ఈకార్యక్రమంలో మండల తాసిల్దార్ సరిత, మండల వ్యవసాయ అధికారి రాజు, ఎస్సై బి.ప్రవీణ్ కుమార్,మండల ఆర్.ఐ. రామారావు, డీలర్ రాజేష్, పాల్గొన్నారు.

## ఆన్ లైన్ ద్వారా జనగణన నమోదుకు అవకాశం

**తహసిల్దార్ వి సరిత**

మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 25

మునగాల: జనగణన 2027 జనాభా లెక్కల ప్రక్రియలో ఆన్ లైన్ ద్వారా ఏప్రిల్ 26 నుండి మే 10 2026 వరకు తమ యొక్క కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడానికి అవకాశం ఉన్నదని ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ సరితా అన్నారు, శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,సాంకేతికత కలిగిన వారు ఆన్ లైన్ ద్వారా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉన్నదని అదేవిధంగా ప్రతికుటుంబ సభ్యుల వివరాలను జనగణలో నమోదు చేసేందుకు అధికారులు సైతం తమ నివాసాలకు వచ్చి పూర్తి వివరాలు నమోదు కూడా చేస్తారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ లు రామారావు, మంజుల, అనగాల గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తో పాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## మధ్యవర్తుల దళారులపై కేసు నమోదు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల పేరు చెప్పి బాధితుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేస్తున్నట్లు సిఐ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ తెలిపిన దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన భార్యాభర్తల గొడవల విషయంలో అదే గ్రామానికి చెందిన పెద్దమనుషులు జూలూరు రేణు గౌడ్, వెంకటయ్యలు బాధితుల నుండి వారి గొడవల విషయంలో దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ని పోలీసు వారు లక్ష రూపాయలు అడుగుతున్నారని బాధితుల నుండి వసూలు చేశారు. ఈ విషయంపై బాధితులు పోలీసు వారిని సంప్రదించగా పెద్ద మనుషులుగా చలామణి అవుతూ తన వద్ద పోలీసు వారు అడుగుతున్నట్లు లక్ష రూపాయలు వసూలు చేశారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఫిర్యాదు ఇవ్వడంతో దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి దళారులపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా సి ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో బాధితులకు ఎటువంటి ఫిర్యాదులు ఉన్న స్టేషన్లో మధ్యవర్తులను దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. బాధితులు పోలీస్ స్టేషన్ ఆశ్రయించి పోలీసువారి సేవను ఉచితంగా పొందాలని బాధితులు వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని వారు విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయించిన

**లింగంపల్ల గ్రామ సర్పంచ్. వడ్ల శోభ పరమేష్**

**ఉప సర్పంచ్ జి. ప్రవీణ కుమార్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట

నవాబుపేట మండలం పరిధిలోని లింగంపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులకు వెళుతున్న కూలీలకు వడదెబ్బ తగిలితే ఇబ్బందులకు గురవుతారని గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్ ప్రతి గ్రూపుకు 5 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అదేవిధంగా త్రాగునీటిని అందించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ తెలియజేశారు గ్రామంలో ఉపాధి హామీకి వెళుతున్న కూలీలు ఉదయము తొందరగా వెళ్లి పనులు ముగించుకొని చెట్ల కింద కూర్చోవాలని అదేవిధంగా ఎవరికైనా తల తిరిగినట్లు అయిన అనారోగ్యాలకు కారణమైతే వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ కి తెలియజేయాలని అన్నారు 70 సంవత్సరాలు పైబడిన వారు ఉపాధి హామీ పనులకు వెళ్లకూడదని వారికి ఏమైనా సమస్యలు వస్తే చాలా కష్టం అవుతుందని దీని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

# అన్నదానం పుణ్యకార్యం.

**ట్రస్ట్ కోశాధికారి ఇరుకుళ్ల చెన్నకేశవరావు.**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 25

మునగాల:సమాజంలో ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడం అన్ని దానాల కంటే మిన్న అని స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు పేర్కొన్నారు.స్వర్గీయ కందిబండ ప్రణీల్ ఆకస్మిక మరణం ఆ కుటుంబంలో తీరని లోటు మిగిల్చినప్పటికీ, ఆ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు ఉపేందర్ – కృష్ణవేణి దంపతులు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి కడుపునిండా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, సాయి, ప్రసాద్,స్వర్ణభారతి సందాన కర్తలు కొత్తూరు శ్రీనివాసరావు, వంగవేటి రంగారావు, చీదేళ్ల హనుమంతరావు, దేవరశెట్టి శంకరరావు, జగిని ప్రసాద్, తెలంగాణ మాలిదళ ఉద్యమ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, స్వర్ణభారతి స్వయం సేవక్ సభ్యులు ఓరుగంటి రంగారావు, తోట రమేష్, గారినే శ్రీనివాసరావు, కాళంగి వెంకటేశ్వర్లు, బోనాల సైదారావు, అన్నం వరప్రసాద్, వంకాయల ప్రసాద్, శ్రీనివాసరావు, మహిళా విభాగ నాయకులు దోగుపర్తి హైమావతి, భార్గవి, చిట్టిప్రోలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**

జగిత్యాల ప్రతినిధి : నీలగిరి వార్తా ఏప్రిల్ 25 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని నేదునూర్ గ్రామంలో శనివారం భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ లకు అవగాహణ కల్పించారు. ఈ గ్రామ సభలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, సర్వే ఆ భూమి కొలతల అదికారి, బీర్ పూర్ తహశీల్దార్, మండల సర్వేయర్, మండల గిర్దావర్, ఆర్ఐలు, స్థానిక పంచాయితీ కార్యదర్శులు, సంబంధిత జీపీఓలు, స్థానిక సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పాలన అదికారి, నూతనముగా అనుమతి పొందిన సర్వేయర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సాగర్ రంజన్ సాహూకు సత్కారం!!

**సంస్థ అభివృద్ధిపై చర్చలతో కూడిన ఆత్మీయ సమావేశం**

**పుష్పగుచ్ఛం అందజేసిన బీజేపీ నేత కందుల సంధ్యారాణి.**

నీలగిరివార్త: గోదావరి:

ఎన్టిపిసి సంస్థలో హెచ్ఆర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్గా విధులు నిర్వహిస్తున్న సాగర్ రంజన్ సాహూని శుక్రవారం తన కార్యాలయంలో బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. అందరూ కలిసి సాగర్ రంజన్ సాహూ సేవలను కొనియాడారు. ఆయన నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సత్కారం స్థానికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు సాగర్ రాజు, సత్యనారాయణ రెడ్డి, బాలయ్య, బీజేపీ నాయకులు జక్కుల పద్మ, ప్రవీణ్ పాల్గొన్నారు.



# రామగుండం కార్పొరేషన్ లో కార్మికుల సంఖ్యను పెంచండి.

శ్రీలగిరివార్త:, గోదావరిఖని :





.... రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి అడిషనల్ కలెక్టర్ కమిషనర్ అరుణశ్రీ ను కలిసి రామగుండం కార్పొరేషన్ లో కార్మికుల సంఖ్యను పెంచండి కార్మికులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని కోరిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్...... రామగుండం కార్పొరేషన్ లో స్వచ్ రామగుండం కార్యక్రమం చేపట్టి కార్పొరేషన్ పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపి అలాగే రామగుండం కార్పొరేషన్ లో 60 డివిజన్లు ఏర్పరచినప్పటికీ కార్పొరేషన్ లో కార్మికుల సంఖ్యను పెంచలేదని కార్మికులకు శానిటేషన్ ద్వారా వారికి సంబంధించిన షూస్, బ్లౌజెస్, డ్రెస్సెస్, , చీపుర్లు, పారాలు, పనిముట్లు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సమయానికి మజ్జిగ ప్యాకెట్లు అందించాలని అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, వారి ఆరోగ్యరీత్యా హెల్త్ కార్డు లు ఇప్పించాలని ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ జుూ×ూఖీ కటింగ్ ఉండేలా చూడాలని మున్సిపల్ ట్రాలీలు అన్ని డివిజన్ లో ఏర్పాటుచేసి పూర్తిస్థాయిలో డ్రైవర్లను ఏర్పాటు చేయాలని రామగుండం మేయర్ మహంకాళి స్వామి అడిషనల్ కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ గార్లకు తెలంగాణ ప్రభుత్వ పెద్దపెల్లి జిల్లాఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నెంబర్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్ వినతి పత్రం ఇచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారిని కోరారు

# గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**

జగిత్యాల ప్రతినిధి :నీలగిరివార్త:: ఏప్రిల్ 25 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని నేదునూర్ గ్రామంలో శనివారం భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిధిలో ఉన్న సర్వేఊబౌండరీ ఆక్ట్ 1923 గురించి, సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేసే విదానాల గురించి ఈ గ్రామ సభలో నేదునూర్ గ్రామ రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ గ్రామ సభలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, సర్వే ఏ భూమి కొలతల అదికారి, బీర్ పూర్ తహశీల్దార్, మండల సర్వేయర్, మండల గిర్దావర్, ఆర్ఐలు, స్థానిక పంచాయితీ కార్యదర్శులు, సంబంధిత జిపిఓలు, స్థానిక సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పాలన అదికారి, నూతనముగా అనుమతి పొందిన సర్వేయర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# నాగర్ కర్నూల్ పట్టణంలో స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు ట్రైనింగ్ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి

నీలగిరివార్త:. ఏప్రిల్. 25



ఈనెల 28, 29, 30 తేదీలలో నిర్వహణ టిఫిన్ బండ్లు, జ్యూస్ బండ్లు, ఇతర ఫుడ్ వెండర్స్‌కు అవకాశం పరిశుభ్రత మరియు నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పన పట్టణంలోని హిమాలయ హోటల్‌లో కార్యక్రమం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 2:00 వరకు శిక్షణ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ప్రకటన ఛీుంప్త్రజఱ ఆర్గనైజేషన్ మరియు నెస్లే ఆధ్వర్యంలో నిర్వహణ పాల్గొనే వారికి హైజెనిక్ కిట్ అందజేత FSSAI సర్టిఫికెట్ కూడా ఇవ్వబడుతుంది స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని సూచన

# అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలు పట్టివేత

కరీంనగర్ రూరల్ మండలం 25నీలగిరివార్త:



శనివారం ఉదయం 5 గంటల సమయంలో రెండు టిప్పర్లలో అక్రమంగా రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ శివారులో ఉన్న తెనాలి వద్ద నుండి ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని దొంగతనంగా కరీంనగర్ లోనికి తీసుకొని వస్తుండగా తీగలగుట్టపల్లి గ్రామం వద్ద అట్టి మట్టితో ఉన్న లారీలను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి అట్టి లారీ ఓనర్ ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకుబిపంపించబడుచున్నది ఇక నుండి ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న తెనాలి చుట్టుపక్క ప్రాంతాలలో ఉన్న మట్టిని అక్రమంగా దొంగతనంగా తీసుకొని వచ్చినట్లయితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించమైనది.

# బాల్య వివాహాల నిర్మూలనకు 'ఆశ' -- మహిళలకు న్యాయ అవగాహన సదస్సు

కరీంనగర్ ఏప్రిల్ 25నీలగిరివార్త:

బాల్య వివాహాల నిర్మూలన కోసం 'ఆశ (ఆశ-2025)' మార్గదర్శకాలపై కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలకు చట్టపరమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ బాల్య వివాహం చట్ట విరుద్ధమే కాకుండా బాలికల భవిష్యత్తును దెబ్బతీసే దురాచారమని పేర్కొన్నారు. 'ఆశ' కార్యక్రమం ద్వారా అవేర్నెస్, సపోర్ట్, హెల్ప్, యాక్షన్ అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. బాల్య వివాహ నిషేధ చట్టం--2006 ప్రకారం 18 ఏళ్ల లోపు బాలికలు, 21 ఏళ్ల లోపు అబ్బాయిలకు వివాహం చేయడం నేరమని హెచ్చరించారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు 1098 (చైల్డ్ లైన్), 15100 (లీగల్ ఎయిడ్) టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, మెప్మా అధికారులు, ప్యానల్ లాయర్లు సుమారు అవగాహన కార్యక్రమంలో మహిళలు100 మంది మహిళలు పాల్గొన్నారు.






# నాగర్ కర్నూలు జిల్లా..కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు రైతు అవతారం

నీలగిరివార్త: రామకృష్ణ ఏప్రిల్ 25:-

ఖరీఫ్ సీజన్ ముందు పొలం బాట పట్టిన మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడిపి పొలం దున్నిన జూపల్లి విత్తనాల కోసం నేలను సిద్ధం చేసిన మంత్రి రైతుల కష్టాలు తనకు తెలుసన్న జూపల్లి రైతు దేశానికి వెన్నెముక అని వ్యాఖ్య వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యం రైతును రాజుగా చేయడంపై ప్రభుత్వ దృష్టిసమగ్ర వ్యవసాయ విధానాలు అమలు చేస్తున్నామని వెల్లడి



# గుండెపోటుతో సీనియర్ రిపోర్టర్ హఠాన్మరణం..

జమ్మికుంట,నీలగిరివార్త: ఏప్రిల్ 24..




శనివారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో సీనియర్ రిపోర్టర్ గన్ను శ్రీనివాస్, గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ గన్ను శ్రీనివాస్, శనివారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందడం పలువురు నాయకులు తోటి జర్నలిస్టుల మనసును కలచివేసింది. గతంలో సాక్షి దినపత్రికకు రిపోర్టర్ గా ఎన్నో సేవలు అందించిన గన్ను శ్రీనివాస్, కు ఇద్దరు సంతానం ఒక కుమారుడు ఒక కుమార్తె, గత కొద్ది సంవత్సరాలుగా స్వంత యూట్యూబ్ ఛానల్ ను నిర్వహించుకుంటూ వృత్తిని కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం సుమారు మూడున్నర సమయంలో గుండెలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన జమ్మికుంట పట్టణంలోని ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు తోటి జర్నలిస్టులు కంటతడి పెట్టారు జర్నలిస్టుగా ఎన్నో సేవలు అందించిన గన్ను శ్రీనివాస్, హఠాన్మరణం చెందడం చాలామందిని కలచివేసింది. గన్ను శ్రీనివాస్, స్వగ్రామం చెల్పూరు గ్రామంలో శనివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు..

# మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు**

**వైద్యశాఖ ప్రత్యేక చర్యలు**

నీలగిరివార్త::తాండూర్

మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సాపూర్ సబ్ సెంటర్ పరిధిలోని వీఎఖ-3 గ్రామంలో మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు మలేరియా వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి డీఎంఅహో డాక్టర్ సుధాకర్ నాయక్ గారు మాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల పెరుగుదల నివారించడం, నిద్రపోయే సమయంలో దోమతెరలు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించి, మొత్తం 35 మంది ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సర్పంచ్ చందనలా రవి కుమార్ , తాండూర్ మండల ఎంపిడిఓ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ రాణి,ఎస్ యూఓ శ్రీనివాస్,సిహెచ్ఓ సత్తయ్య, సూపర్వైజర్లు తార బాయ్, రమాదేవి, పంచాయతీ సెక్రటరీ కృష్ణ పాల్గొన్నారు. అలాగే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి నీ కలసిన ఎన్జీవోల సంఘ నాయకులు

కరీంనగర్ ఏప్రిల్ 25నీలగిరివార్త:

కరీంనగర్ జిల్లాకు ఇటీవల బదిలీపై విచ్చేసిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి ని తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం నాయకులు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం తరఫున ఆయనకు పూల బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లా పరిపాలనలో ఆయన అనుభవం, పారదర్శక విధానం, ప్రజా సంక్షేమంపై ఉన్న కట్టుబాటు కరీంనగర్ జిల్లాకు మేలు చేస్తాయని సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉద్యోగులతో సమన్వయం కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, డిఎస్ఓ నర్సింగ్రావు, రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మేందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవిక్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్'

## ఎకనమిక్ టైమ్స్ అవార్డు అందచేత

అమరావతి,ఏప్రిల్25నీలగిరి వార్త,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముంబై వేదికగా ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. ప్రముఖ దినపత్రిక 'ఎకనమిక్ టైమ్స్' సీఎం దార్శనికతకు, పాలనా సంస్కరణలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.పరిశ్రమల స్థాపన, మౌలిక సదుపాయాల కల్పన, సులభతర వాణిజ్యంలో చంద్రబాబు చూపుతున్న చొరవను కొనియాడుతూ ఎకనమిక్ టైమ్స్ ఈ అవార్డును అందించింది. దేశ ఆర్థిక అభివృద్ధిలో ఏపీని కీలక భాగస్వామిగా మలిచినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, పేదల సంక్షేమంపై ముఖ్యమంత్రి చేసిన కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ప్రజా రాజధాని అని సీఎం అభివర్ణించారు. మరోసారి అమరావతిని నిర్మించే అవకాశం తనకు దక్కడం తన అదృష్టమని సీఎం వ్యాఖ్యానించారు. నవ్యాంధ్ర నిర్మాణంలో అమరావతి ఒక ప్రపంచ స్థాయి ఐకాన్‌గా నిలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని, నిధుల పరంగా, మౌలిక సదుపాయాల పరంగా మద్దతు లభిస్తోందని వెల్లడించారు. పేదరికం నిర్మూలన కోసం పి-4 విధానాన్ని తీసుకువచ్చామని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి పేదల అభ్యున్నతికి కృషి చేయడమే ఈ పి-4 లక్ష్యమని వ్యాఖ్యానించారు. సంపదను సృష్టించి, ఆ సంపదను తిరిగి పేదల సంక్షేమానికి మళ్లించేలా ఈ విధానం ఉండబోతుందని సీఎం వివరించారు. ముంబై పర్యటనలో చంద్రబాబుకు లభించిన ఈ గౌరవం ఆంధప్రదేశ్ పెట్టుబడుల ఆకర్షణకు మరింత బలాన్ని చేకూర్చనుందని అధికారులు తెలిపారు. అమరావతిపై సీఎం వ్యక్తం చేసిన విశ్వాసం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.

# లిక్కర్ కేసులో సిట్ ముమ్మర దర్యాప్తు

## హైదరాబాద్‌లో మాజీమంత్రి కారుమూరి విచారణ

హైదరాబాద్,ఏప్రిల్25నీలగిరి వార్త,

వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావును సిట్ అధికారులు శనివారం హైదరాబాద్‌లో విచారించారు. నాలుగు గంటల పాటు కారుమూరిని విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. కారుమూరిని ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు విచారించారు. మద్యం రవాణా టెండర్ల జారీలో కారుమూరి పాత్రపై సిట్ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిట్ ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుని విచారించామని తెలిపారు. ఆయన వయసు 60 సంవత్సరాలు పైనే ఉండటంతో చట్టప్రకారం ఆయన కోరిన చోటే విచారించామని వెల్లడించారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశామని సిట్ ఎస్పీ చెప్పుకొచ్చారు. విచారణకు ఆయన సహకరించారని.. అవసరమైతే మరోసారి విచారిస్తామని తెలిపారు. మద్యం రవాణా, టెండర్లు సబ్ కాంట్రాక్టుల అవకతవకల విషయంలో కారుమూరిపై, ఆయన కుమారుడిపై కేసు నమోదైందని చెప్పారు. మద్యం రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి రూ.200 నుంచి రూ. 250 కోట్ల వరకు గండి కొట్టినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కారుమూరి కుమారుడు సునీల్‌ను సిట్ కార్యాలయంలోనే విచారిస్తామని స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం సిట్ ముందు ఆయన కుమారుడు విచారణకు హాజరు కావాలని సూచించారు. అనారోగ్య కారణాలతో సునీల్ సమయం కోరారని.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిట్ ఎస్పీ పేర్కొన్నారు.

# జగనన్న లే ఔట్ పేరుతో భారీ అవినీతి

## నివాస యోగ్యం కాని భూములు కొని నొక్కేశారు

### కర్రగ్రహారం లే ఔట్‌ను పరిశీలించిన మంత్రి కొల్లు



మచిలీపట్నం,ఏప్రిల్25(నీలగిరి వార్త,:

వైసీపీ హయాంలో జగనన్న లే అవుట్ పేరుతో భారీగా అవినీతికి పాల్పడ్డారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. నివాస యోగ్యం లేని, సముద్ర తీర భూములను కొనుగోలు చేసి పెద్దఎత్తున కమిషన్లు దండుకున్నారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో నివాస యోగ్యం లేని స్థలాలను పేదలకు కేటాయించారని.. ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆగ్రహించారు. వైసీపీ హయాంలో మచిలీపట్నంలోని కరగ్రహారం గ్రామంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసింది. 300 ఎకరాల్లో జగనన్న లే అవుట్‌ను ఏర్పాటు చేసి 16వేల ఇళ్ల స్థలాలు కేటాయించింది. కనీస సౌకర్యాలు లేకపోవటంతో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదన్నారు. శనివారం ఆ కాలనీలో పర్యటించి వసతులు, సౌకర్యాలను మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు. సెంటు స్థలంలో నిర్మించిన ఇళ్లకు వెళ్లి లబ్దిదారులతో మంత్రి రవీంద్ర మాట్లాడారు. కనీస వసతులు లేవని మంత్రి వద్ద లబ్దిదారులు వాపోయారు. చౌడు భూములు కావడంతో పెద్ద మొత్తంలో నిర్మాణ వ్యయమైందని లబ్దిదారులు తెలిపారు. ఈ కాలనీలో వసతుల కల్పనకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణాలు చేపట్టకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు నిర్మాణాల కోసం ముందుకు రాకపోతే ఆ స్థలాలను వెంటనే రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జగన్ హయాంలో ఈ కాలనీని నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇళ్ల నిర్మాణాల కోసం లబ్దిదారులు ముందుకు రాలేదని మంత్రి చెప్పుకొచ్చారు. రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీల్లో సౌకర్యాల కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కాలనీలో కనీస వసతుల కల్పనకు ప్రణాళికలు

# యూజ్ అండ్ కిల్ .. జగన్ విధానం

## జగన్ కనుసన్నల్లోనే దస్తగిరి హత్య

## ఎక్కడికైనా దండయాత్ర చేసే జగన్..

## దస్తగరి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలే

## ఏపీ రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శ



అమరావతి,ఏప్రిల్25నీలగిరి వార్త,:'

యూజ్ అండ్ కిల్'.. ఇదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ పొలిటికల్ పిక్చర్ అని ఏపీ రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడుస్తున్నా జగన్ పార్టీ పద్ధతి మార్చుకోలేదని విమర్శించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా 'దండయాత్ర' చేసే జగన్.. తన సొంత జిల్లాలో తన ముఖ్య అనుచరుడు హత్యకు గురైతే కనీసం పరామర్శించేందుకు ఎందుకు వెళ్లలేదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిలదీశారు. ఇది ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనమన్నారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కమాండ్ కంట్రోల్ నడుపుతూ రాష్ట్రంలో అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కడపలో ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య వెనుక జగన్ ఉన్నారని, ఆయన కనుసన్నల్లోనే ఈ ఘాతుకం జరిగిందని మంత్రి మండిపల్లి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడైన దస్తగిరిని భూ లావాదేవీల గొడవల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఠాలే హతమార్చాయని ఆరోపించారు. హత్య తర్వాత దస్తగిరి ఇంట్లో పోలీసులు జరిపిన తనిఖీల్లో వందల కోట్ల విలువైన ఆస్తుల డాక్యుమెంట్లు లభించాయని, వాటిలో రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన భార్య, కుమారుడి పేర్లు ఉండటమే వైఎస్ఆర్ కాంగ్రెస్ ముఠాల భూదాహానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో బాబాయి వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేసి, ఆ నిందను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై నెట్టి 'నారాసుర రక్త చరిత్ర' అంటూ విష ప్రచారం చేసినట్టే.. ఇప్పుడు దస్తగిరి హత్యను కూడా కూటమి ప్రభుత్వంపైకి నెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. డ్రైవర్‌ను హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు వంటి నేరస్థులను ప్రోత్సహించడం జగన్ నైజమని మండిపల్లి విమర్శించారు. వైసీపీకి నిజంగా చిత్తశుద్ధి, నైతికత ఉంటే తక్షణమే అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమంగా సంపాదించి భూకబ్జాలు చేసి కట్టుకున్న ప్యాలెస్‌లు, వారి దౌర్జన్యాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టంచేశారు. భూములు, ఆస్తులు కోల్పోయిన బాధితులందరికీ న్యాయం చేసి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.రాయలసీమలో నేర సామ్రాజ్యాలు స్థాపించడం జగన్‌కే చెల్లిందని, అందుకే అక్కడి ప్రజలు వైసీపీని భూస్థాపితం చేశారని మంత్రి అన్నారు. వైసీపీ అరాచక రాజకీయాలను, కుట్రలను రాష్ట్ర ప్రజలు ఇకపై నమ్మే పరిస్థితి లేదని చెప్పారు.

# బిఆర్ఎస్ ఉండి అవినీతిలో భాగస్వామ్యం

## ఇప్పడు నీతి పలుకులు పలికితే ప్రజలు నమ్మరు

## సిఎం రేవంత్‌ను విమర్శిస్తే ఓట్లు రాలవు

## కవిత పార్టీపై ఎంపి చామల విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్25నీలగిరి వార్త,:

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. అధికారంలో ఉండగా అవినీతిలో భాగస్వామ్యం అయిన కవిత ఇప్పుడు పార్టీ పెట్టి ప్రజలను ఎలా నమ్మిస్తామని అనుకుంటున్నారని ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై ఎంపి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. శనివారం హైదరాబాద్ లో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదేళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు. కవిత పార్టీ పెట్టుకోవచ్చని, పోరాటం చేయొచ్చని, ప్రజల్లోకి వెళ్లవచ్చని తెలిపారు. తెలంగాణను దోచుకోవడానికే ఆమె సీఎం కావాలని అంటున్నారా..? అని నిలదీశారు. కవిత నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఆమె తెల్లకాగితం కాదని.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంపీగా, ఎమ్మెల్సీగా పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలను కవిత తప్పుదోవ పట్టిస్తున్నారని.. తెలంగాణ ప్రజలు ఆమెను నమ్మరని కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.



# ఏపిఎస్ ఆర్టీసికి జాతీయ అవార్డు

## సాంకేతిక వినియోగంలో విశిష్ట గుర్తింపు

విజయవాడ,ఏప్రిల్25నీలగిరి వార్త,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మరో జాతీయ అవార్డ్ లభించింది. సాంకేతిక వినియోగంలో విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా పీఎస్ఈ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్-2026 పురస్కారం దక్కింది. మెరుగైన ప్రజా రవాణా సహా డిజిటల్ సేవల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నందుకు గానూ ఈ అరుదైన గౌరవం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. హైదరాబాద్‌లో జరిగిన ఇండియా పీఎస్ఈ సమ్మిట్‌లో ఈ అవార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు సహా ఇతర అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఏపీఎస్ఆర్టీసీ ఇప్పటికే డిజిటల్ టికెటింగ్, కార్గో సేవల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ఇది ఆర్టీసీ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా.. ఈ ఏడాది జనవరి 16న గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలోనూ జాతీయ పురస్కారం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రయాణికులకు డిజిటల్ సేవలను అందించినందుకు గానూ అవార్డ్ దక్కింది. ఢిల్లీలో నాడు జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చీఫ్ ఇంజినీర్(ఐటీ) వై.శ్రీనివాసరావు పురస్కారాన్ని అందుకున్నారు.

# అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,ఏప్రిల్25నీలగిరి వార్త,

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

# తండ్రి పిట్టల దొర.. బిడ్డ పిట్టల దొరసాని

## కవితకు రాజకీయ సమాధి కట్టిందే బిజెపి

## మీడియా సమావేశంలో నిజామాబాద్ ఎంపి అర్వింద్

హైదరాబాద్,ఏప్రిల్25నీలగిరి వార్త,:

సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని కాదని బీజేపీని గెలిపించారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిట్టల దొరను చూశారని.. ఇప్పుడు పిట్టల దొరసానిని చూస్తారని వ్యంగ్యంగా విమర్శించారు. కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని గుర్తు చేశారు. శనివారం కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా? అంటూ కవితను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇండియా-పాకిస్తాన్ విభజన పక్రియలో ఎంతో మంది చనిపోయారని వివరించారు. వీళ్లు ప్రకటించి వెనక్కి తీసుకున్నారు కాబట్టే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోయారని చెప్పారు. ఇదే విషయంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో ప్రస్తావించారని పేర్కొన్నారు. తేజస్వి వ్యాఖ్యలను బీఆర్ఎస్ కళ్ళద్దాలతో చూడకండంటూ రాజకీయ పార్టీల నేతలకు ఆయన స్పష్టం చేశారు. అజారుద్దీన్ అదృష్టం బాగుందని.. అందువల్ల ఆయన మంత్రి అయ్యారన్నారు. గవర్నర్ తీసుకున్న నిర్ణయం వల్ల అజారుద్దీన్ ఎమ్మెల్సీ అయ్యారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. పిట్టల దొర క్యారెక్టర్ కేసీఆర్ అయితే.. పిట్టల దొరసాని క్యారెక్టర్ కవితది అన్నారు. సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే ప్రజలు వాళ్లను ఓడించి బీజేపీని గెలిపించారన్నారు. ఆమెకు రాజకీయ సమాధి కట్టింది బీజేపీ అని చెప్పారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు.



# ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లకు గెజిటెడ్ ధృవీకరణతో ఇబ్బందులు...

### సర్టిఫికెట్ల కోసం తిరగలేకపోతున్న ఏజెన్సీ వాసులు...

### ఆర్ఐ తీరుతో ఇబ్బందులు పడుతున్నామంటున్న జనం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త,) ఏప్రిల్ : 25**

ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ పత్రాలకు గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ధ్రువీకరణను కచ్చితంగా చేయించాల్సిందేనని రెవెన్యూ అధికారులు అనడంతో అర్జీదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల నుండి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల కోసం రెవెన్యూ కార్యాలయానికి వచ్చేవారు గెజిటెడ్ సంతకాలు ఎవరితో పెట్టియాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే గెజిటెడ్ అధికారుల దగ్గరకు ఏజెన్సీ ప్రాంతాల నుండి వెళుతున్నవారు తమ కుటుంబీకుల్లో ఒకరు మృతి చెందారు తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం సంతకం చేసి ధ్రువీకరించాలని అధికారుల వద్దకు వెళుతున్నప్పటికీ సంతకాల కోసం వెళ్లినవారు ఆ సంబంధిత గెజిటెడ్ ఆఫీసర్లకు వారి వివరాలు పూర్తిగా తెలియకపోవడంతో ధ్రువీకరించేందుకు నిరాకరిస్తున్నారని అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే మృతుడు పేరున బ్యాంకులలో నగదు, ఆస్తులకు సంబంధించిన పంపకాలకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తప్పనిసరి కావడంతో సర్టిఫికెట్ కోసం రెవెన్యూ కార్యాలయంలో అర్జీ పెట్టుకున్న అర్జీదారులకు గెజిటెడ్ నాన్ గెజిటెడ్ వాంగ్మూలం తప్పనిసరి చేయడంతో ఇప్పుడు మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల ఏజెన్సీ నుండి మండుతున్న ఎండల్లో కూడా ప్రతిరోజు కార్యాలయానికి వచ్చి చెట్ల కింద కూర్చొని పనులు కాక వెనిధులకు వెళ్తున్నామని ధ్రువీకరణ పత్రాల కోసం వస్తున్న వారు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

**ఆర్ ఐ విచారణకు రావట్లేదు అంటున్న అర్జీదారులు :**




రెవెన్యూ కార్యాలయంలో వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పొందేందుకు మీ సేవల ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే విషయంలో ఆర్ ఐ అర్జీ పెట్టుకున్న వారి గ్రామాలకు విచారణకు రావడం లేదని పలువురు అర్జీదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ల మంజూరు చేసేందుకు సంబంధిత ఆయా అర్జీదారుల గ్రామాలకు వెళ్లి స్వయంగా వారి ఇంటి వద్ద విచారణ చేయాల్సి ఉన్నప్పటికీ ఆర్ఐ వెళ్లకుండా కేవలం కార్యాలయానికే పరిమితం అవుతుందని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా సర్టిఫికెట్ల కోసం వెళితే సరైన సమాధానం కూడా చెప్పడం లేదని పలువురు అంటున్నారు.

ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల మంజూరీ విషయంలో గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ధ్రువీకరణలు లేకుండా ఆర్ఐనే స్వయంగా గ్రామాలలో కొచ్చి విచారణ చేపట్టి నిర్ణీత గడువులోపు సర్టిఫికెట్లు మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





### ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### అంబారిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

**జగిత్యాల ప్రతినిధి :నీలగిరి వార్త, ఏప్రిల్ 25**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని అంబారిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి శనివారం ఘనంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ**

మన తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో అంబరిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణలో భాగంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంబారిపేట గ్రామంతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ కోరారు. వైద్య సిబ్బంది ప్రజలకు సానుభూతితో సేవలు అందించాలని సూచించారు. ఈ కేంద్రంలో అవుట్ పేషెంట్ సేవలు, ప్రసూతి సేవలు, టీకా కార్యక్రమాలు, ప్రాథమిక చికిత్సలు అందించబడతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కూడా ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుభ్రత, పోషకాహారం, ఆరోగ్య నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ**

గ్రామీణ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంబారిపేట గ్రామానికి, పరిసర గ్రామాలకు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించేందుకు తగిన సిబ్బంది, ఔషధాలు అందుబాటులో ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇలాంటి సదుపాయం ఏర్పాటు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సుజాత, డిప్యూటీ డిఎంఎచ్ఓ జైపాల్ రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ శంకర్, స్థానిక సర్పంచ్ వేముల లక్ష్మి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి





### -మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

### -మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఎఫ్ సెట్ అధ్యయన సామగ్రి పంపిణీ

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త, ఏప్రిల్ 25:**

విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఇంటర్ లో ఎక్కువ మార్కులు సాధించి ఎఫ్ సెట్ కు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభకనబరిచి ఉన్నత స్థాయి స్థానాలు సాధించేందుకు ఉపయుక్తమయ్యే నాణ్యమైన ఎఫ్ సెట్ అధ్యయన సామగ్రిని మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, విశ్రాంత ఉపాధ్యాయుడు దుద్దిళ్ల గణపతిల చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక స్థోమత అడ్డు కావద్దని మంత్రి శ్రీధర్ బాబు సంకల్పంచి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందించవంతంగా వినియోగించడం, ˊతతో ఉండడం విజయానికి కీలకమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఆత్మవిశ్వాసంతో పరీక్షకు సిద్ధమయ్యి మంచి ర్యాంకులు తెచ్చుకోవాలన్నారు. విభిన్న సామాజిక, ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థుల విద్యాభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు తన పూర్తి సహకారాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక సభ్యులు నూకల కమల్, మద్దికట్ల స్రవంతి,జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్, నాయకులు పర్శవేణ మోహన్ యాదవ్, వంగల తిరుమలేష్, జంబోజు సమ్మయ్య, ఎరుకల రమేష్ బాబు, మారుపాక నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పార్టీని ప్రకటించబోతున్న కవితక్క:

**రామడుగు:నీలగిరి వార్త,:**

కవితక్క నూతన పార్టీని ప్రకటించబోతున్న సందర్భంగా రామడుగు మండలం నుండి అధినేత్రి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క హైదరాబాదులోని మేడ్చల్ మునిరాబాద్ లోని అద్వైయ కన్వెన్షన్ వేదికగా నూతన రాజకీయ పార్టీని శనివారం ప్రకటించబోతున్న సందర్భంగా తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్తున్న ప్రజలు కవితక్క పార్టీని సంపూర్ణంగా స్వాగతిస్తున్నారు అని వారు అన్నారు.




# చర్చలు సఫలం.. రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు..!!!

**నీలగిరి వార్త, ఏప్రిల్ : 25**

తెలంగాణలో మూడు రోజులుగా కొనసాగిన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తెరపడింది. శుక్రవారం ప్రభుత్వం మరియు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతల మధ్య జరిగిన కీలక చర్చలు సఫలమయ్యాయి. దీంతో అర్ధరాత్రి నుంచే సమ్మె విరమిస్తున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి.ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేతలు తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం అంగీకారం తెలపడం సమ్మె ముగింపుకు దారి తీసింది.ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజాము నుంచే ఆర్టీసీ బస్సులు మళ్లీ రోడ్డెక్కాయి. మూడు రోజులుగా రవాణా సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు ఉపశమనం పొందారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సు సేవలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.ప్రయాణికులకు ఊరటనిచ్చిన నిర్ణయం సమ్మె ముగియడంతో విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ తిరిగి పునరుద్ధరించబడటం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించింది.ఇక ముందు: ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై కార్మిక సంఘాలు దృష్టి సారించనున్నాయి. సేవలను మరింత మెరుగుపరచడానికి ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు.







## కవిత సభకు తరలి వెళ్లిన నాయకులు.

**కమాన్ పూర్నీలగిరి వార్త, ఏప్రిల్ 25.**

కోల్ బెల్ట్ ప్రాంతం నుండి హైదరాబాద్ లో నిర్వహించే కవిత సభకు తరలి వెళ్లారు .మంథని నియోజక వర్గం నుండి కల్వకుంట్ల కవిత స్థాపించబోయే పార్టీ కోసం కండెం సురేష్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యం లో బారీగా కదిలిన యువత కదిలి వెళ్లడం జరిగింది. వెళ్లిన వారిలో వనీల్ కుమార్, వంశీ, కుమార స్వామి, శ్రీధర్, నంద కిషోర్, ఇమాం, హర్ష, జీవన్, వినయ్ , అజీజ్, అఫ్రిది, బబ్బీ సమీర్, అబ్దుల్, తేజ, రిశ్వంత్ అఖిల్, సన్నీ, అర్షిత్ తదితరులు ఉన్నారు.



## ఈ నెల 27న ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నీలగిరి వార్త,, మంచిర్యాల :**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన గృహ నిర్మాణ రెవెన్యూ శాఖల సమస్యలపై ప్రభుత్వం ఈ నెల 27వ తేదీన హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినందున 27వ తేదీన రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని మే 4వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై కల్వకుంట్ల కవిత చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండించిన .

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఫైర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త,**

శనివారం కల్వకుంట్ల కవిత పార్టీ పెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తీవ్రంగా ఖండించారు నీ కుటుంబ కలహాలతో ఆస్తి పంపకాలలో తేడాలు వచ్చి మీరు మీరు కొట్టుకొని బయటికి వచ్చిన నువ్వు ఢిల్లీలో లిక్కర్ స్కామ్ లో జైలుకి వెళ్లిన నువ్వు సీఎం రేవంత్ రెడ్డి ని కర్కోటకుడు హిట్లర్ మూర్ఖుడు అనడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాము నీకు దమ్ము ధైర్యం ఉంటే మొన్న పార్లమెంట్లో మహిళా బిల్లు మీద అమర నిరాహార దీక్ష ఎందుకు చేయలే నీకు బీసీల మీద ప్రేమ ఉంటే 42% రిజర్వేషన్ మీద ఢిల్లీలో అమర నిరాహార దీక్ష కూర్చున్నాక అప్పుడు నువ్వు బీసీల గురించి మాట్లాడు నువ్వు దళితుల మీద ప్రేమ ఉన్నట్టు నటిస్తున్నావు నీకు నిజంగా దళితుల మీద ప్రేమ ఉంటే నీ కొడుకును దళితురాలికిచ్చి పెళ్లి చెయ్ నీకు మైనార్టీల మీద ప్రేమ ఉంటే బుర్జ్ ఖలీఫా దుబాయ్ లో నీ ఆస్తులను అమ్మి మైనార్టీలకు పంచు ఢిల్లీలో లిక్కర్ స్కామ్ లో కొన్ని కోట్లు సంపాదించి డబ్బు గురించే జైలుకుపోయి శిక్ష అనుభవించి కేసును కొట్టించడానికి బిజెపి నాయకుల కాలు మొక్కి మొక్కిన నువ్వు కాంగ్రెస్ గురించి మాట్లాడుతున్నావా నువ్వు కాంగ్రెస్ పార్టీలో చేర్చానని బారసారాలు నడిపితే నిన్ను ఎవరు పట్టించుకోలేదు అన్ని పార్టీలు తిరిగి ఏ పార్టీల అవకాశమయినప్పుడు నువ్వు ఒక కొత్త పార్టీ పెట్టి తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళలను మోసం చేయడానికి నాటకం నీకు దమ్ము ధైర్యం ఉంటే నువ్వు రేపు ఎలక్షన్లలో ఒంటరిగా పోటీ చేయాలి నీ యొక్క పార్టీకి రేపు ఎలక్షన్లో అభ్యర్థులే కరువైతారు రేపు నువ్వు ఏదో ఒక సీటు గురించి ఒక పార్టీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నావు నిరుద్యోగులకు 4 లక్షల ఉద్యోగాలంటూ నువ్వు చేసిన వాక్యాలు 4 లక్షల



ఉద్యోగాలు ఏ డిపార్ట్మెంట్ లో ఎన్ని ఉద్యోగాలు వాటికి ఎన్ని లక్షల బడ్జెట్ అనేది బహిరంగంగా చెప్పాలి విద్య వైద్యం ఇంకా తదితర అంశాలపై నువ్వు చేసిన వాక్యాలు వాటి మీద నీకు స్పష్టత ఉంటే అవి బహిరంగంగా చెప్పాలి ఫస్ట్ నువ్వు నీ అక్రమంగా సంపాదించిన ఆస్తులన్నీ ఇప్పుడు ఆర్టీసీ కార్మికులు చేసే సమ్మెకు వారి యొక్క కోరికలకు నీ ఆస్తులను వారికి రాసి ఇవ్వాలి అప్పుడే నిజమైన టిఆర్ఎస్ పార్టీ మీద అయితది అంతేగాని తప్పుడు వాక్యాలు చేయడం రాజకీయాల గురించి పదవుల గురించి అబద్ధాలు ఆడడం మానుకోవాలి త్వరలో మహిళలు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలు తగిన బుద్ధి చెప్తారని వెంటనే కాంగ్రెస్ పార్టీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ సోలో

# దేవుడికి సేవ చేయడమే లక్ష్యం.

కొండా దంపతులతో సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తా.

తనపై నిందలు వేసిన వారిని దేవుడు శిక్షిస్తాడు.

దేవుడి సొమ్ముతో కొందరు వడ్డీ వ్యాపారం చేస్తున్నారు.

ఆలయ ధర్మకర్త భూక్య మోతిలాల్ నాయక్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తాను శ్రీరాముని సేవ కోసం పనిచేస్తున్నానని,కొండా దంపతుల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని 19వ డివిజన్ నాయకులు,ఆలయ ధర్మకర్త భూక్య మోతిలాల్ నాయక్ అన్నారు.శనివారం కాశీబుగ్గలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు,స్వాముల కోసం నెల రోజుల పాటు అర్చన కోసం రూ.350 చెల్లించిన విషయంలో కొందరు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.భక్తులు స్వచ్ఛందంగా ముప్పై రోజులకు గాను వారి గోత్రనామాల కోసం రూ.350 చెల్లించి రసీదు తీసుకున్నారని,ఆలయానికి వచ్చే ప్రతి ఒక్క రూపాయి ఎండోమెంట్ కు వెళుతుందని వారు అది గ్రహించాలని తెలిపారు.తాను రూ.350 వసూలు చేస్తున్నట్లు తనపై ఆరోపణలు చేసిన వారిని దేవుడు శిక్షిస్తాడని అన్నారు.తాను కరోనా సమయంలో ఎంతో మంది ప్రజలకు సేవ చేశానని,తల్లి తండ్రుల జ్ఞాపకార్థం గుళ్ళు,గోపురాలకు, విరాళాలు, నిరుపేదలకు ఆర్థిక సహాయాలు చేశానని,లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు.గతంలో ఆలయ



నిర్వహణ బాధ్యతలు చూసిన వారికి ఆలయంలో అభివృద్ధి పనుల కోసం మంత్రి కొండా సురేఖ రూ.4 లక్షలు,రెండో సారి రూ.5 లక్షలు మొత్తం రూ.9లక్షలు ఆలయ అభివృద్ధి కోసం మంజూరు చేశారని..ఆ రూ.9లక్షలు దేనికి ఖర్చు చేశారో అప్పటి నిర్వాహకులు వివరాలు చెప్పడం లేదని,అదే సొమ్ముతో వారు వడ్డీ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు .ఆలయ ప్రాంగణంలో కళ్యాణ వేదిక కోసం దేవాదాయ మంత్రి కొండా సురేఖ రూ.4 కోట్ల 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఎవరికైనా శుభకార్యాల కోసం కళ్యాణ వేదిక వినియోగించుకోవచ్చని,కావలసిన వారికి మెయింటెనెన్స్ చార్జీలు రూ.4వేలు మాత్రమే తీసుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు..అలాగే మంత్రి కొండా సురేఖ ఆలయంలో అభివృద్ధి పనుల కోసం రూ.29 లక్షల 70 వేలు మంజూరు చేసిందని,వాటితో ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కామారెడ్డి నియోజక అభివృద్ధిపై ఎమ్మెల్యే మరియు కలెక్టర్ సంయుక్త సమీక్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**





కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ "రైతే రాజు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలి" అని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ గారికి సూచించారు."ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించాలి. 'బడిబాట' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలి. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి" అని పిలుపునిచ్చారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమై సరఫరాకు ఆటంకం కలుగుతోంది. ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరిపడా మంచినీరు అందించాలి" అని సూచించారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ "ఎమ్మెల్యే సూచనల మేరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడికి చేరేలా చూడాలి" అని అన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం కలిసి పనిచేస్తే కామారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్





అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను ఆహ్వానించారు.శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ని ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ ఆహ్వాన కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గుప్తా, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మొగిలి పల్లి భూమేష్ గుప్తా, జిల్లా అధికారులు రంగా వెంకటేశ్వర్ గౌడ్, వళిపిశెట్టి భాస్కర్, మొగిలిపల్లి రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. వీరంతా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ఆహ్వానం పలికారు.
నిర్వాహకుల ప్రకారం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని వారు ఆశిస్తున్నారు.
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, ఉత్సవాల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. జిల్లా ప్రజలందరి ఆకాంక్షలు నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# కాలనీల అభివృద్ధి నీటి సంరక్షణపై సైబరాబాద్ మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశం.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

సైబరాబాద్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శనివారం రోజు మున్సిపల్ కమీషనర్ సృజన, జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ఇతర ఉన్నతాధికారులతో కలిసి వివిధ కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు నీటి పొదుపు - ఇంకుడు గుంతల నిర్మాణం రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృధాను అరికట్టాలని అధికారుల కోరారు. ప్రతి ఇంట్లో,కాలనీ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూగర్భ జల మట్టం పెరుగుతుందని, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఉండదని వివరించారు.పార్కుల అభివృద్ధి: కాలనీలలోని పార్కులను సుందరీకరించడంతో పాటు, పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కులలో వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆటస్థలాలు మరియు సరైన లైటింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలని కాలనీ అసోసియేషన్లకు సూచించారు.పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ: చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా, తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. కాలనీలను 'జీరో వేస్ట్' జోన్లుగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.కాలనీ అసోసియేషన్ల భాగస్వామ్యం: స్థానిక సమస్యల పరిష్కారంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్ డబ్ల్యు ఏ) క్రియాశీలక పాత్ర పోషించాలని, అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కాలనీల అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, సర్కిల్ స్థాయి అధికారులు వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా చాడ కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొన్న ప్రముఖులు.

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ డివిజన్ నివాసితులు ఫౌండేషన్ సభ్యులు చాడ కమలాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు వెంకట్రావు, వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, పవన్, బాలు, చిన్న, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, కంచర్ల పవన్ రెడ్డి, గోపి పుట్టినరోజు సందర్భంగా మన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం , సద్భావనకు చిహ్నం గా నిలచింది.



# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు





**- రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి**

**- న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ**

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామం లో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలన రసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.

**- పారదర్శక పాలన - ప్రజల ముంగిటకే యంత్రాంగం..**

గతంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం జరిగే ప్రక్రియ. మీ కష్టాలను వినే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**- క్లస్టర్ల వారీగా.. క్షుణ్ణంగా పరిష్కారం..**

ప్రజా దర్బార్‌ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్‌రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్‌లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి..**

"రాజకీయాలు ఎన్నికల వరకే. గెలిచిన తర్వాత ప్రభుత్వం అందరిది. అడిగిన పని న్యాయమైనదైతే, ప్రజలకు ఉపయోగపడేదైతే తప్పకుండా పూర్తి చేస్తాం" అని మంత్రి వివరించారు. ఈ నియోజకవర్గంలో చేస్తున్న ఈ ప్రయోగం రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయడానికి ఒక నమూనాగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

**శాఖల వారీగా సమీక్షలు..**

ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి సమస్యలను పారదర్శకంగా, వడివడిగా పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

**- ప్రజల ఆశీస్సులే నా బలం..**

"మీరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి నన్ను గెలిపించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ కష్టాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అసాధ్యమైన హామీలు నేను ఇవ్వను కానీ.. మీరు అడిగే సమస్య న్యాయమైనదైతే దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు..4

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నూతన కమిటీ సభ్యునిగా రెండవసారి ఎన్నికైన గుడవర్తి నాగేశ్వరరావు

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా రెండవసారి ఎన్నికైన గుడవర్తి

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా మండలంలోని అనాసాగరం గ్రామానికి చెందిన గుడవర్తి నాగేశ్వరరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత మూడు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిపిన పోరాటాల ఫలితంగా అనేక సమస్యలను పరిష్కరించుకో గలిగామన్నారు. బిజెపి తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను తిప్పి కొట్టిన ఘనత ఆల్ ఇండియా కిసాన్ సభ (తెలంగాణ రైతు సంఘం)కే దక్కిందన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న రైతు రుణమాఫీ, క్వింటా ధాన్యానికి 500 రూపాయల బోనస్, రైతు భరోసా, ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అనేక సమస్యలపై ఉద్యమించి కొంతమేర ఫలితాలు సాధించామన్నారు. భవిష్యత్తులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరిన్ని పోరాటాలకు అవసరమైన కార్యాచరణను రూపొందించి ఉద్యమిస్తామన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టే పోరాటాలు, ఉద్యమాలలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గుడవర్తి నాగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక పట్ల పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం

### క్రమశిక్షణే ఆభరణం - విజయమే గమ్యం

### స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 25



: గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం అని, ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యా సంవత్సరాన్ని అత్యంత క్రమశిక్షణతో, ఉత్తమ ఫలితాలతో పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో శనివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న జోనల్ ఆఫీసర్ అలివేలు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు, అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయ బృందానికి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో వారు చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.

**సెలవుల్లోనూ 'లక్ష్యం' వీడొద్దు:**

?వేసవి సెలవుల కోసం ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్వేరో నెట్వర్క్ ఆకాంక్షిస్తుందన్నారు. సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేసేలా సముచిత మార్గదర్శకత్వం అందించాలని కోరారు. కొత్త లక్ష్యాలతో, రెట్టింపు ఉత్సాహంతో తదుపరి విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ?ఈ సందర్భంగా స్వేరో జిల్లా కమిటీ తరుపున విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.



# కన్నుల పండుగగా కివి పబ్లిక్ స్కూల్ 24వ ఆన్యువల్ డే సెలబ్రేషన్స్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కరీమాబాద్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతం లో గల కివి పబ్లిక్ స్కూల్ స్థాపించి 24 వసంతాలు పూర్తిచేసుకుని 25 వసంతంలోకి అడుగెడుడతున్న సందర్భంలో పాఠశాల యొక్క 24వ యాన్యువల్ డే సెలబ్రేషన్స్ ఉర్సుగుట్ట వద్దగల ఆకుతోట కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు ప్రిన్సిపల్ అయిన దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పేద మధ్య తరగతికి చెందినవారు ఉన్నత విద్య అభ్యసించడం కోసం ఒక చక్కటి పునాది ఏర్పాటు చేసే దిశలో పాఠశాల శిక్షణ వారికి అందుబాటులో ఉండే విధంగా వారిని ఆల్ రౌండర్లుగా తర్ఫీదును అందించడం జరుగుతుంది అని తెలియచేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి వడ్డే నరేష్ కుమార్ సిఐ కాజీపేట రైల్వే మాట్లాడుతూ పిల్లలతో క్రమశిక్షణ పట్టుదల ఆత్మశైర్యం నింపేలా పాఠశాల పనిచేయడం అభినందనీయం మరియు విద్యార్థులను ఎప్పటికప్పుడు మనం ప్రోత్సహిస్తూ వారిని గమనిస్తూ ఉంటే పిల్లలు చక్కటి విద్యావంతులుగా తయారై సమాజ నిర్మాణంలో వారు వారి పాత్ర ఆవశ్య కతను తెలుసుకొని మసులుకుంటారని తెలియజేశారు మరొక్క ముఖ్యఅతిథి నడిపెల్లి వెంకటేశ్వరావు రాష్ట్ర జనరల్ సెక్రటరీ పాఠశాలలో విద్యార్థులను సాధిస్తున్నటువంటి విజయాలు వారి యొక్క రిజల్ట్స్ చాలా అభినందనీయం ఇంకా ముందు ముందు ఇంకా చాలా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని నామనీ



సారంగపాణి, దాసి సారంగపాణి కార్పొరేటర్ పల్లం పద్మ రవి జిల్లా ప్రెసిడెంట్ ఆడెపుశ్యామ్, సెక్రటరీ ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, చీఫ్ అడ్వైజర్ కోడం శ్రీధర్, హానరబుల్ ప్రెసిడెంట్ బిల్లా రవి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆడెపు వెంకటేశ్వర్లు అకాడమిక్ కన్వీనర్ మడిపల్లి రాజు , నాగపురి కిరణ్,కూరపాటి మోహన్, బండి చక్రపాణి, వడిచర్ల ప్రసాద్, దడిగల రమేష్, శ్రీనివాస్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు విజయవంతం చేయాలి.

### 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పనా నవీన్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



శనివారం పిన్న వారి వీధిలో శ్రీ వాసవి మాత జయంతి ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు స్టేషన్ రోడ్డు పోచమ్మ గుడి నుండి బయలుదేరుతుంది వాసవి మాత పుట్టినరోజు సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు వారు ఎండలో తిరుగుతారు కాబట్టి వారు పనిచేస్తుంటారు కాబట్టి వారికి వాసవి మాత దీవెనలు ఉండాలని అలాగే వారికి ఆదివారం రోజున సెలవు కాబట్టి ఈరోజునే వాసవి మాత జయంతి సందర్భంగా వారందరికీ టోపీలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. అందుకని అందరూ చల్లగా ఉండాలని వాసవి మాతను వేడుకుంటూ ఈ యొక్క వాసవి మాత జయంతి సందర్భంగా ఈ ప్రోగ్రాం చేయడం జరిగింది రేపు సాయంత్రం ఐదున్నర గంటల నుంచి 6 గంటల మధ్యలో ఈ యొక్క శోభాయాత్ర అమ్మవారి రథయాత్ర ప్రారంభమవుతుంది అమ్మవారి రథయాత్ర వచ్చేసి పోచమ్మ గుడి స్టేషన్ రోడ్డు నుంచి వరంగల్ చౌరస్తా జెపిఎన్ రోడ్ దుర్గేశ్వర స్వామి గుడి పిన్నవారి వీధి అలాగే బట్టల బజార్ వాసవి మాత టెంపుల్ రామలింగేశ్వర స్వామి గుడి పక్కన వాసవి మాత టెంపుల్ కు యొక్క అమ్మవారి రథయాత్ర వెళుతుంది కావున వైశ్యులు, వైశ్య సహోదరులు సోదరీమణులు అలాగే వైశ్య శ్రేయోభిలాషులు అందరూ కూడా ఈ యొక్క రథయాత్రలో పాల్గొని వాసవి మాత కృపా కటాక్షాలు తీసుకుంటారని కోరుకుంటున్నాము కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తెలిపారు.

## నేడు ఓరుగల్లులో వాసవిమాత శోభాయాత్ర.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



విశ్వ జననీ, లోకమాత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ నగరంలో భారీ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు శోభాయాత్ర నిర్వాహకులు పొట్టి శ్రీనివాస్ గుప్తా, దాచేపల్లి సీతారాం, దుబ్బ శ్రీనివాస్, గందె నవీన్, మంచాల విజయ్, విడియాల నూతన్, దివ్వెల పూర్ణచందర్, దేవా అరవింద్ లు వెల్లడించారు. ఈమేరకు శనివారం వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా వరంగల్ లో అమ్మవారి శోభాయాత్ర విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాసవి జయంతిని అధికారిక కార్యక్రమంగా జీవో విడుదల చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు వరంగల్ స్టేషన్ రోడ్డులోని పోచమ్మ దేవాలయం నుంచి ప్రారంభమయ్యే యాత్ర హెడ్ పోస్టాఫీసు సెంటర్, వరంగల్ చౌరస్తా, జేపీఎన్ రోడ్ మీదుగా శ్రీ దుర్గేశ్వరస్వామి దేవాలయం, పిన్నావారి వీధి, ఇంతెజార్ గంజ్ పోలీస్ స్టేషన్ మీదుగా తిరిగి రామన్నపేటలోని వాసవిమాత దేవాలయానికి చేరుకుంటున్నారు. యాత్ర కొనసాగే దారి పొడవునా ఆర్యవైశ్య మహిళలు మంగళ హారతులతో అమ్మవారికి ఎదురేగి స్వాగతం పలకాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆర్యవైశ్య సంఘాలు, వాటి అనుబంధ సంస్థలు, వాసవి క్లబ్స్, అవోపా, ఐవిఎఫ్, ఏసిపిఎస్, వామ్, వాసవిమాత పరపతి సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పొట్టి శ్రీనివాస్, దాచేపల్లి సీతారాం, దుబ్బ శ్రీనివాస్, గందె నవీన్ కోరారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రభుత్వ విప్ ను కలిసిన వేములవాడ డిపో ఆర్టీసీ కార్మికులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం తమ హామీలను అమలు చేస్తామని ప్రకటించడం పట్ల ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ కార్మికులుతమను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఇంకా కొన్ని డిమాండ్లను నెరవేర్చాలని గత మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేపట్టగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జేఏసీ నాయకులతో చర్చలు జరిపి వారి డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో శనివారం వేములవాడ ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు..ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కూడా 14 గంటల పాటు ఏ ప్రభుత్వం చర్చలను జరపలేదని సుదీర్ఘ చర్చలు జరిపి తమ డిమాండ్లను నెరవేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు గత 30 సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు బృందం చర్చల ద్వారా ముగింపు పలికరని తెలిపారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాల కార్మికుల పక్షాన అండగా ఉంటుందని తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలకు ముగింపు పలకడం శుభ పరిణామం అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్, మంత్రుల బృందం కేవలం మూడు రోజుల్లోనే కార్మికులను పిలిచి చర్చించి వాటికి పరిష్కారం అయ్యేలా కృషి చేసిందని అన్నారు..గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ఏమాత్రం పట్టించుకోలేదని గతంలో 56 రోజులపాటు సమ్మె చేసి 30 మంది పైగ మరణిస్తే పట్టించుకోలేదన్నారు.. ఇప్పుడు కూడా ఆర్టీసీ కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తే దాన్ని వారికి అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ జిపి సింగ్, వైస్ చైర్మన్ ప్రవీణ్ కోశాధికారి లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు కాళిదాసు, సెక్రెటరీ శ్రీకాంత్ వీఆర్వో శ్రీనివాస్ ట్రెజరీ కె ఎస్ లతా అమన్, సాయి, శ్రీధర్ పరశు రాం తదితరులు పాల్గొన్నారు.





# నర్సంపేటలో హిందూ ధర్మ సమ్మేళనం గోడపత్రికల ఆవిష్కరణ.

## ఆవిష్కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళన సమితి సభాధ్యక్షులు సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, గౌరవ అధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి పోలబోయిన మురళీధర్ ల ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం గోడపత్రికలను ఆవిష్కరించిన కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హిందూ ధర్మ సమ్మేళన సమితి నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ భారతదేశం అంటేనే హిందుత్వానికి ప్రతిరూపమని కులాలుగా మతాలుగా వేరైనా భారతదేశపు గడ్డమీద పుట్టిన మనమంతా హిందువులమేనని హిందువుగా గర్వించు హిందువుగా జీవించు గడపలోనే కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో ప్రతి ఒక్క హిందు సాంప్రదాయాన్ని రాబోయే తరాలకు అర్థమయ్యేలా ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ముందుకు రావాలని అన్నారు. వచ్చే నెల అనగా మే 5న నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గం నుండి కులమతాలకు అతీతంగా హిందువులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని




విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు దార్ల రమాదేవి, కమిటీ సభ్యులు గుడిపూడి అరుణ, అయినవోలు కృష్ణమూర్తి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ మోహన్ రావు, వేములపల్లి సుబ్బారావు, మేడవరపు కమలాకర్ రావు, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్, కొల్లూరి లక్ష్మీనారాయణ, వాసు నాయక్, కురిమిల్ల సుదర్శన్, చిలువేరు కొమ్మాలు, మల్యాల ప్రవీణ్, మహదేవుని జగదీష్, మల్యాల వినయ్, సింగిరికొండ రవీందర్, వేల్పుల కన్నయ్య, దొడ్డ వేణు, దేశి రాము, సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు.





రందోత్సవం,సాలభంజిక వాహనం పై ఊరేగింపు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో ఏదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి గం॥ 4-00లకు నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు: స్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి గంధోత్సవం, సాయంకాలం సాలభంజిక వాహనం పై అమ్మవారిని సామ్రాజ్యలక్ష్మిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. అమ్మవారికి చందనోత్సవం జరుపడం వల్ల భక్తులకు శ్వాసకోశ సంబంధమైన చర్మ సంబంధమైన ఏలాంటి రుగ్మతలు ఉండవు. సాలభంజిక వాహనం మీద 32 మంది దేవకన్యలు వేసే ప్రశ్నల వర్షానికి ప్రత్యుత్తరమిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన సర్వజ్ఞత్వాన్ని తెలుపుతుంది. సాలభంజిక వాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శిస్తే సకల శక్తులు సమకూరుతాయి. విద్యా, ఐశ్వర్యం, పరాక్రమం, అధికారం అన్నీ సమకూరుతాయి. సామ్రాజ్యైశ్వర్యం కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత



ప్రసాద వితరణ, చల్లని త్రాగునీరు, అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లను ఆలయ ఈఓ రామల సునీత, చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, గాండ్ల స్రవంతి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, జారతి వెంకటేశ్వర్లు, శ్రీ అనంతుల శ్రీనివాస్, మూగా శ్రీనివాస్ రావులు పర్యవేక్షించారు. ఈ రోజు కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఆలయానికి విచ్చేసిన మున్నూరుకాపు సంఘం సభ్యులు వందలాదిగా వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య నేతృత్వంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ లు మేళతాళాలతో పట్టుచీరలు, పూజాద్రవ్యాలు, పూలు, పండ్లు, పసుపు, కుంకుమలు అమ్మవారికి సమర్పించి పూజాదికములు నిర్వహించి అభిషేకములు నిర్వహింపజేశారు. నారీమణులు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించిన అనంతరం 2000 మంది భక్తులకు మహాన్నదానం గోపాల నవీన్ రాజ్ దాతగా వ్యవహరించి నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం ప్రముఖులలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు గైనేని రాజన్, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జారతి వెంకటేశ్వర్లు తొగరు క్రాంతి మూగ శ్రీనివాసరావు, మణికొండ వెంకటేశ్వర్లు, కొండూరి వినోద్ కుమార్, మీసాల ప్రకాష్, మూలా రాంమూర్తి, కార్పోరేటర్లు



ప్రవీణ్, శ్రీ ముస్కుమల్ల అరుణ-సుధాకర్, పల్లం పద్మ-రవి, కేడల పద్మ- జనార్ధన్, పగడాల సతీష్, బత్తుల నవీన్, కనుకుంట్ల రవికుమార్, శ్రీబక్కి రాజ్ కుమార్, పాటి శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం అమ్మవారి సాలభంజిక సేవ బంజార సమాజం ఆచార్య అజ్మీరా సీతారం నాయక్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆధ్వర్యవమున నిర్వహించబడింది. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి దంపతులు తదితరులున్నారు. పూజానంతరం కుడా చైర్మన్ దేవాలయం చుట్టూ నిర్మాణం జరుగుచున్న మాడవీధుల పురోగతిని అజిత్ రెడ్డి, భీంరావులను ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు శ్రవణ్ కుమార్ రెడ్డి, పూర్ణచందర్, గాండ్ల స్రవంతి, బింగి సతీష్ తదితరులున్నారు.

# స్వీయ గణన ను సద్వినియోగం చేసుకోండి.

## బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్.

## స్వీయ గణన నిర్వహణ పై ఆర్ పిలు సి ఓ లు వార్డు ఆఫీసర్ లకు శిక్షణ కార్యక్రమం.

### నేటి నుండి మే 10 వరకు స్వీయ గణన కు అవకాశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగర ప్రజలు స్వీయ గణన ను (సెల్ఫ్ ఏన్యూమరేషన్) సద్వినియోగం చేసుకొని వాస్తవ సమాచారాన్ని నమోదు చేయాలని బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో స్వీయ గణన నిర్వహణ పై ఆర్ పిలు సిఓ లు వార్డు ఆఫీసర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో అదనపు కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం తొలి సారిగా డిజిటల్ సెన్సెస్ నమోదు కార్యక్రమం లో భాగం గా ప్రజలు స్వంతం గా తమ వివరాలను నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ఎన్యూమరేటర్లు ప్రోత్సహించాలని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వంతం గా ఆన్ లైన్ ద్వారా వివరాలు నమోదుచేసుకోవచ్చునని ఇందుకోసంస్వంతం గా పోర్టల్ లో లాగిన్ అయి సూచించిన ప్రశ్నలకు సరియైన వివరాలు అందజేయాలని వివరాల నమోదు అనంతరం ఆయా కుటుంబాలకు అందజేసే ప్రత్యేక ఐడి నంబర్ ను నమోదు కోసం వచ్చే ఎన్యూమరేటర్ల కు అందజేసి గణన సంపూర్ణం కావడానికి సహకరించాలనిఎన్యూమరేటర్ల కు శిక్షణ అందజేస్తున్న తరుణం లో కుటుంబాల వాస్తవ సమాచారం నమోదు.చేసే క్రమం లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నమోదు జరగాలని అదనపు కమిషనర్ సూచించారు.అంతకు ముందు సెన్సెస్ మాస్టర్ ట్రైనీ కంజర్ల రమేష్ ఆధ్వర్యం లో దృశ్య మాధ్యమం ద్వారా ఎన్యూమరేటర్ లకు శిక్షణ కొనసాగింది ఈ సందర్భం గా సిబ్బంది లేవనెత్తిన పలు సందేహాలను శిక్షకులు నివృతి చేశారు.ఈ సమావేశం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో ఘనంగా తెలంగాణ ఫార్మసీ ఆఫీసర్స్ దినోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నార్ల వేణు గారి అధ్యక్షతన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (ఐవీఎూ) కార్యాలయంలో ఫార్మసీ ఆఫీసర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఎం.హెచ్.ఓ డా. బి. సాంబ శివరావు గారు హాజరై కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి సంబురాలను ప్రారంభించారు.అలాగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కందకట్ల శరత్ బాబు అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం +.ా.వీం.చీశీ.71, తేది 25.04.2025 ద్వారా ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్స్ గా గుర్తించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల ఫార్మసీ ఆఫీసర్స్‌కు సమాజంలో శాఖలో గౌరవం, గుర్తింపు మరింత పెరిగిందని తెలిపారు. ఇది ఫార్మసీ ఆఫీసర్స్ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు మాట్లాడుతూ, ఫార్మసీ ఆఫీసర్ హోదా సాధనలో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ గారి నాయకత్వం విశిష్టమని కొనియాడుతూ, రాష్ట్ర అధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రిని ఒప్పించి ఫార్మసీ క్యాడర్ గౌరవాన్ని సాధించిన నాయకత్వం ఆయనదేనని ప్రశంసించారు.ఫార్మసీ ఆఫీసర్ హోదా కల్పించడంలో సహకరించిన ముఖ్యమంత్రి , హెల్త్ మినిస్టర్ , డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ డా. ప్రకాష్ , జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, వరంగల్ జిల్లా కార్యదర్శి వొళ్ళాల రాజేందర్ , హన్మకొండ జిల్లా సెక్రటరీ గోపు సతీష్ కుమార్ , వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శైలజ , సాతూరి వెంకన్న , కోశాధికారి సృజన , శారద తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాబ్ మేళా

ఏలేశ్వరం, ఏప్రిల్ 25, నీలగిరి వార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలేశ్వరం ఆధ్వర్యంలో "మెగా జాబ్ మేళా శనివారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు . కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత అధ్యక్షతన ఏపీఎస్ఎస్డీసీ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ స్కిల్ ఏపీ) మరియు వికాసా కాకినాడ) సహకారంతో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. డి . సునీత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో జాబ్ ఎ విద్యార్థులు చివరి సంవత్సరంలో ఉద్యోగంతో బయటకు వెళ్లాలనే ా ము్బిస్ సన్‌వింకో సోలార్ ఎనర్జీ లు మరియు ఎల్ఐసి లు అభ్యర్థులకు ఎంపిక చేసుకున్నారని తెలియ జేశారు. ఎంపికిన అభ్యర్డులకు ప్రిన్సిపాల్ మరియు వికాస మేనేజర్ కె. శర్మా చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జేకేసి కొ ఒర్డినేటర్ కె. వేంకటేశ్వర రావు ఎచ్ ఆర్ మేనేజర్స్ సి ఎచ్ రోహిత్ , జి భార్గవ్ వి దానేష్ వర్మ ఆర్. రాంబాబు ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ , అధ్యాపకులు కె. సురేశ్ , వి. రామా రావు , డా. శివప్రసాద్. వీరభద్ర రావు డా. ఎస్‌కే మదీనా, శ్రీలక్ష్మి, డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన, పుష్పా , సతీశ్ మరియు అధ్యాపకేత సిబ్బంది , పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యా ర్దులు పాల్గొన్నారు.

# సిరికొండ గ్రామంలోని అంగన్వాడీ గ్రాడ్యుయేషన్ ఈసిసిఇ డే

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో**

**ముఖ్య అతిథిగా సర్పంచ్ రవి పాలక వర్గం**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో ఈసిసిఇ డే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ స్కూల్ పిల్లల అభివృద్ధి మైలురాల గురించి మరియు ఐదు సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది మరియు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ ముదాం రవి ఉప సర్పంచ్ చిటుకూరి మల్లయ్య కార్యదర్శి నర్సిరెడ్డి వార్డు సభ్యులు మమత, సుగంధ,వెంకటేష్,రాగ ప్రియ,లాస్య, వసంతఏఎన్ఎం మంజుల ఎంఎల్హెచ్పి మమత, ఆశ వర్కర్లు అన్నపూర్ణ, రత్న ఆయా లు తల్లులు పాలొగ్గొన్నారు






# సిరిసిల్ల నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కేటీఆర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఈ ప్రభుత్వం వడ్లు కొంటే మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందని కొనటం లేదు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెల రోజుల నుంచి కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకొస్తే ఇప్పటివరకు ఒక్క గింజ కొన్న పాపానపోలేదు రైస్ మిల్ కేటాయించపోతే ఎవరు కొనాలి ఎలా తూకం వేయాలిదళారులకు అప్పగిస్తే వాళ్ళు ఇంత కమిషన్ ఇస్తారు.. అందుకే కొనకుండా వదిలేశారు రైతుబంధు అని చెప్పి అది కూడా ఇవ్వడం లేదు సిరిసిల్లలో అధికారులను అడిగితే 1000 క్వింటాలు కూడా వడ్లు కొనలేదని అంటున్నారు అకాల వర్షం వచ్చి ధాన్యం తడిసిపోయి పాడైపోతుందని రైతులు టార్పిలిన్ కవర్లు కొని కప్పుకుంటున్నారు ఇంత దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఎక్కడా చూడలేదు రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి లేదంటే మేము రోడ్డెక్కుతాం రెండేళ్లలో మళ్ళీ మన ప్రభుత్వం వస్తుంది.. ఆ తర్వాత రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు





# డ్యాన్స్ ,డ్రామా శిక్షణ తరగతుల పోస్టర్ విడుదల

## సర్పంచులు సొల్లు అజయ్ వర్మ, చింతల అనిల్, సామ రాజి రెడ్డి,

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

వేసవి సెలవుల సందర్భంగా స్పార్కిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (గుండ్లపల్లి )లో మే 2వ తేది నుండి నెల రోజులు నిర్వహించనున్న డాన్స్ , డ్రామా (చిల్డ్రన్ ఆక్టింగ్ )క్లాస్సేస్ సంబందించిన పోస్టర్ ను శనివారం రోజున సర్పంచ్ లు చింతల అనిల్ (గుండ్లపల్లి స్టేజి), సొల్లు అజయ్ వర్మ (గునుకుల కొండాపూర్ ), సామ రాజిరెడ్డి (పీచుపల్లి ) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో స్పార్కిల్ స్కూల్ యాజమాన్యం, మాస్క్ ఇన్స్టిట్యూట్ (ఆక్టింగ్ ), డిస్క్ డాన్స్ అకాడమీ కోచ్ లు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో. మాస్క్ ఇన్స్టిట్యూట్, డిస్క్ డాన్స్ అకాడమీ, కరీంనగర్., స్థానికులు పాల్గొన్నారు.




**కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో.**

# కరీంనగర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అధికారిని కలిసిన టిఎన్జీవో సంఘం,

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

టిఎన్జీవో సంఘం తరపున ఆయనకు పూల బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లా పరిపాలనలో ఆయన విశాల అనుభవం, పారదర్శక విధానం, ప్రజా సంక్షేమంపై కట్టుబాటు కరీంనగర్ జిల్లాకు ఎంతో మేలుచేకూర్చుతుందని సంఘం నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉద్యోగులతో సమన్వయం కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ డిఎస్ఓ నర్సింగ్రావు రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి రాగి శ్రీనివాస్ సర్దార్ హర్మేందర్ సింగ్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవిక్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ జిల్లా నాయకులు సునీత అస్గర్ అలీ సబిత రమేష్ గౌడ్ కరుణా



# రాజన్న సిరిసిల్ల జిల్లా డిపిఆర్ఓ ను కలిసిన కళాకారుల బృందం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా పౌర సంబంధాల అధికారి ఏడుకొండలు గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా డీపిఆర్ఓ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో కళాకారుల విభాగం రాష్ట్ర కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్రపటం స్వామి వారి లడ్డు ప్రసాదం మరియు కండువాతో పాటు అలాగే యెల్ల పోశెట్టి జన్మదిన అభినందన సంచికను అందజేయడమైనది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి గాయకులు మరియు ఉత్తర తెలంగాణ విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రంగస్థల కళాకారులు , కళాకారుల విభాగం జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ డప్పునృత్య కళా కారులు జిల్లాఉద్యమ కళాకారుల ఫోరం ఉపాధ్యక్షులు బొడ్డు నారాయణ తదితర కళాకారులు పాల్గొన్నారు






# ప్రభుత్వ విప్ కు నాంపెల్లిగుట్ట లక్ష్మీనృసింహస్వామి కళ్యాణోత్సవ ఆహ్వానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న దత్తత దేవాలయం శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణోత్సవాలకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ని ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఎమ్మెల్యే కి క్యాంప్ కార్యాలయంలో ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి కలిసి, స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డూ ప్రసాదం అందజేసి ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇకపోతే, శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ ద్వాదశి, 28-04-2026 మంగళవారం నుండి 02-05-2026 శనివారం వరకు ఉత్సవాలు నిర్వహించబడనున్నాయి. ఇందులో భాగంగా వైశాఖ శుద్ధ చతుర్దశి, 30-04-2026 గురువారం ఉదయం 10:30 గంటలకు శ్రీ భూ-నీలా సమేత శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా జరగనుంది.



# కులసర్వే రిపోర్టు ఆహ్వానించదగినది

**సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి యాదవ్**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రచురించిన కుల సర్వే రిపోర్టును సమాజ్ వాది పార్టీ ఆహ్వానిస్తోందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి యాదవ్ తెలిపారు. కుల సర్వే రిపోర్టు ఒక దిక్సూచిగా తోడ్పడుతుందని అన్నారు. పలు పార్టీలు, సంస్థలు వ్యతిరేకించినప్పటికీ ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే రిపోర్టు ఆహ్వానించదగినదని ఆయన పేర్కొన్నారు. శనివారం బర్కత్ పుర లో పార్టీ నేతలు మహ్మద్ మజీరుల్లా బేగ్, మహ్మద్ రిజ్వాన్ హుస్సేన్, మహ్మద్ వజీద్ సిద్దికిలతో కలిసి ఆయన మాట్లాడుతూ... కులగణన, కుల సర్వే దేశ స్థాయిలో కాకున్నా, రాష్ట్ర స్థాయిలో సాధ్యమైనందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. సరైన వాస్తవ ప్రాతిపదికపై విశ్లేషణ జరిపినప్పుడు సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించడంలో ఈ కుల సర్వే రిపోర్టు తోడ్పడుతుందన్నారు. ఎన్నో కులాలలు విద్యకు, అభివృద్ధికి నేటికీ నోచుకోలేని స్థితి, కులం సామాజిక వెనుకబాటుకు గురి చేస్తున్నప్పుడు అన్ని రాజకీయ వర్గాలు మానవీయ కోణం నుండి ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. అసమానతలను తగ్గిస్తూ, అభివృద్ధి వైపు నడిపిస్తూ, సామాజిక మార్పుకు తోడ్పడడమే రాజ్యాంగ, ప్రజాస్వామిక లక్ష్యమని అన్నారు. తెలంగాణ కుల సర్వే రిపోర్టు మండల స్థాయి డేటాతో ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# కోడూరు హనుమాన్ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించిన కామారెడ్డి ఎమ్మెల్యే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని పురాతన ఆలయం కోడూరి హనుమాన్ ఆలయాన్ని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శనివారం సాయంత్రం దర్శించుకొని ఆలయంలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై జరగాల్సిన పనులను ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వచ్చే నెల జరిగే ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది.








